


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక - 175 మంగళవారం 30 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




# స్థానిక నగారా

## రెండు విడతల్లో నిర్వహణ

- మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
- ఆ తర్వాత మూడు విడతల్లో సర్పంచి ఎన్నికలు
- అక్టోబర్ 9 నుంచి తొలివిడత నామినేషన్ల స్వీకరణ
- నవంబర్ ఎనిమిదో తేదీతో ముగియనున్న ఎన్నికల ప్రక్రియ
- తెలంగాణలో రూరల్ ఓటర్ల సంఖ్య 1,67,03,168
- రాష్ట్రంలో అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్






**హైదరాబాద్సెప్టెంబర్ 29 (జర్నలిస్ట్ వార్త):** స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగింది. తొలుత రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణికుముదిని ప్రకటించారు. ఆ తర్వాత వెంటనే మూడు దశల్లో సర్పంచి ఎన్నికలు నిర్వహి స్తామని వెల్లడించారు. సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. మిగతాది 2లో...



2లో.

## దేశంలోనే అతిపెద్ద పైరసీ

# ముఠా గుట్టు రట్టు!

- పైరసీ ముఠాను పట్టుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు
- తెలుగు చిత్ర పరిశ్రమకు సుమారు రూ. 3,700 కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా
- దుబాయ్, నెదర్లాండ్స్, మయన్మార్ కేంద్రంగా జరుగుతున్న పైరసీ కార్యకలాపాలు
- పాప్‌కార్న్ డబ్బాలు, జేబుల్లో కెమెరాలు పెట్టి రికార్డింగ్
- శాటిలైట్ కంటెంట్‌ను సైతం హ్యాక్ చేస్తున్న మేుఠా
- సహా ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

## బాకీ కార్డుతో రేవంత్

# భరతం పడతాం

కాంగ్రెస్ అభయ హస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తం : కేటీఆర్




## బతుకమ్మకు రెండు

# గిన్నిస్ రికార్డులు

హర్షం వ్యక్తం చేసిన మంత్రులు

వేడుకకు హాజరైన అందాల ముద్దుగుమ్మలు

**హైదరాబాద్,సెసెప్టెంబర్ 29 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ బతుకమ్మ సంబరాలు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్‌ను సొంతం చేసుకున్నందుకు మంత్రులు సీతక్క,జూపల్లి కృష్ణారావులు హర్షం వ్యక్తం చేశారు.గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి బతుకమ్మ వేడుక నమోదైంది. పది వేల మంది మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ.. పాటలు పాడుతుండగా గిన్నిస్ బుక్ ప్రతినిధులు వివరాలను నమోదు చేసుకుని ఫలితాన్ని ప్రకటించారు. ఒకేసారి పది వేల మందితో బతుకమ్మ ఆడించి గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించుకోవడమే లక్ష్యంగా మహా బతుకమ్మ కార్యక్రమం కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఈ మేరకు అధికారుల అంచనాలను మించి మహా బత్తుకమ్మ మిగతాది 2లో...



# ఫిల్మ్ ఇండిస్ట్రీకి ట్రంప్ షాక్

- సినిమాలపై 100శాతం సుంకాలు
- భారతీయ చిత్రాలపై భారీ ప్రభావం
- మోడీ జోక్యం చేసుకోవాలంటున్న సినీ పరిశ్రమ



## నిండుకుండల్లా తెలంగాణలోని

# ప్రధాన ప్రాజెక్టులు

### శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా వరద ప్రవాహం

**నిజామాబాద్, సెప్టెంబర్ 29 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులైన సింగూరు, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, నాగార్జునసాగర్‌లకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రవాహంతో జలాశయాలు నిండుకుండలా మారాయి. మిగతాది 2లో...



## కనకదుర్గమ్మకు సీఎం చంద్రబాబు

# పట్టువస్త్రాలు

- విజయవాడ దుర్గమ్మను సతీసమేతంగా దర్శించుకున్న సీఎం చంద్రబాబు
- సీఎంకు స్వాగతం పలికిన మంత్రులు ఆనం, కొల్లు రవీంద్ర
- పసుపు, కుంకుమ, గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు
- ముఖ్యమంత్రికి వేదాశీర్వచనం అందించిన ఆలయ అర్చకులు

**విజయవాడసెప్టెంబర్ 29 (జర్నలిస్ట్ వార్త):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నాడు విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.సంప్రదాయ వస్త్రధారణలో, సతీసమేతంగా ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కొల్లు రవీంద్ర, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం నేరుగా అమ్మవారి గర్భగుడికి వెళ్లి దర్శనం చేసుకున్నారు. ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలతో మిగతా 2లో.



## వేర్వేరు థీమ్స్‌తో ప్రజల్లోకి వెళదాం : సీఎం చంద్రబాబు

## జీఎస్టీ 2.0 ఫలాలు

# ఇంటింటికీ...



- ఇంటింటికీ జీఎస్టీ 2.0 ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ కార్యాచరణ
- అక్టోబర్ 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా 65 వేల కార్యక్రమాలతో ప్రచారం
- 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో అవగాహన సదస్సులు
- కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- రంగాల వారీగా వినూత్న రీతిలో ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రణాళికలు

**విజయవాడసెప్టెంబర్ 29 (జర్నలిస్ట్ వార్త):** సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ ప్రయోజనాలను రాష్ట్రంలోని ఇంటింటికీ తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను ప్రజలు, వినియోగదారుల్లోకి తీసుకెళ్లేలా విస్తృత ప్రచారం చేసేందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 65 వేల సమావేశాలు, కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. ప్రజల్లోకి వెళ్లి, వచ్చే నెల 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్‌లతో ఈ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేబినెట్ కమిటీకి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు.

దీనిపై అధికారులు మాట్లాడుతూ...ఇప్పటికే 'ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు' థీమ్‌తో నిత్యవసరాలు, ఔషధాలు, స్టేషనరీ, వస్త్రాలు, క్రీడా వస్తువులు, రవాణా, మహిళలు, చిన్నారులకు సంబంధించిన వస్తులపై పన్నులు తగ్గిన అంశాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించామని, క్షేత్రస్థాయిలో వీటిపై అవగాహన కల్పించామన్నారు. మిగతా 2లో.

# జీఎస్టీ 2.0 ఫలాలు ఇంటింటికీ...

(మొదటి పేజి తరువాయి)

అన్ని వర్గాలకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు తెలిసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టింది. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 19వ తేదీ వరకు వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, చేనేత ఉత్పత్తులు, ఆక్వా, విద్యారంగం, బీమా, ఎలక్ట్రానిక్స్, ఈ కామర్స్, భవన నిర్మాణ రంగం, టూరిజం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్, ఆటో మొబైల్స్, తదితర అంశాలపై రంగాల వారీగా ఆయా శాఖలు ప్రచారం చేపట్టాలని సీఎం సూచించారు. రైతులకు అవగాహన కల్పించేలా ట్రాక్టర్ ర్యాలీలు, యంత్రాల ప్రదర్శన చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆప్కో, లేపాక్షి, ఒక జిల్లా-ఒక ఉత్పత్తి పేరిట కార్యక్రమాలు, ఎంఎస్ఎంఈ యూనిట్లలో తయారయ్యే ఉత్పత్తులు, దానికి సంబంధించిన పన్నుల తగ్గింపుపై ప్రచారం నిర్వహించేలా చూడాలన్నారు. సెలూన్లు, యోగా సెంటర్లు, జిమ్‌లలో జీఎస్టీల తగ్గింపు వల్ల ధరలు ఎంత వ్యత్యాసం వచ్చిందో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**విద్యార్థుల్లోనూ అవగాహన పెంచేలా కార్యక్రమాలు**

జీఎస్టీ తగ్గింపుతో స్టేషనరీ ఉత్పత్తులపైనా ధరలు గణనీయంగా తగ్గిన అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. వీటిపై అవగాహన కల్పించేలా విద్యార్థులకు వ్యాస రచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 7 వేల ఉన్నత పాఠశాలలు, 4 వేల జూనియర్ కాలేజీల్లో ఈ ప్రచారం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. అలాగే జీవిత బీమా, ఆరోగ్య బీమాలకు సంబంధించి జీరో జీఎస్టీ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు.

ఎలక్ట్రానిక్ వస్తువులకు సంబంధించి ధరలపై అవగాహన కల్పించేందుకు ఉత్పత్తిదారులు, డీలర్లతో జిల్లా, నియోజకవర్గ, మండలాల వారీగా 850కి పైగా చోట్ల కార్యక్రమాలు చేపట్టాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఇ-కామర్స్ రంగానికి సంబంధించి గిగ్ వర్కర్లలో ద్విచక్ర ర్యాలీలు, స్వదేశీ ఉత్పత్తులపై ఎగ్జిబిషన్లు నిర్వహించనున్నారు. భవన నిర్మాణ రంగం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్ పైనా జిల్లా, నియోజకవర్గాల్లో ఎగ్జిబిషన్లు, ర్యాలీలు చేపట్టేలా ప్రణాళిక చేపట్టారు. ఆటబొమ్మలు, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, ఆటో మొబైల్స్ ధరలకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పిచేలా 200పైగా కార్యక్రమాలు చేపట్టనున్నారు.

**జిల్లా స్థాయిలో దీపావళి సంబరాలు**

జీఎస్టీ 2.0 వల్ల కలుగుతున్న లబ్ధిపై ప్రజలకు వివరించేలా వినూత్న రీతిలో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. అక్టోబర్ 18వ తేదీతో క్షేత్ర స్థాయిలో ప్రచారాన్ని ముగించి 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో షాపింగ్ ఫెస్టివల్, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. అదే రోజున జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

వచ్చే 19వ తేదీ వరకు రేడియో, టీవీ, మీడియా, సోషల్ మీడియా, పత్రికా, సినిమా థియేటర్లు వంటి ప్రసార, ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల వద్ద కూడా జీఎస్టీ 2.0 ఫలాలు తెలిసేలా హోర్డింగులు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్, అధికారులు పాల్గొన్నారు.

# బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు

ఒండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది. యి. ఏకంగా రెండు గిన్నిస్ రికార్డులను సాధించి చరిత్ర సృష్టించాయి. హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ కార్యక్రమాన్ని అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కోసం 10 వేల మందితో బతుకమ్మ వేడుకను అధికారులు చేపట్టారు. మహా బతుకమ్మ దగ్గర గిన్నిస్ బుక్ రికార్డు సభ్యుల పర్యవేక్షణ చేశారు. ఈ నేపథ్యంలో మహా బతుకమ్మ కార్యక్రమం ఏకంగా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులను సొంతం చేసుకుంది. అతిపెద్ద జానపద నృత్యంగా తెలంగాణ బతుకమ్మ ఒక గిన్నిస్ రికార్డు సాధించింది. మరో రికార్డుగా 66.5 అడుగుల భారీ బతుకమ్మ చుట్టూ ఒకేసారి 1,354 మంది మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆడి మరో గిన్నిస్ రికార్డు క్రియేట్ చేశారు. ఈ మేరకు తెలంగాణ బతుకమ్మ వేడుకకు 2 గిన్నిస్ రికార్డులు దక్కాయి. ఇలా తెలంగాణ పూల సింగిడి.. ఆడబిడ్డల పండుగ బతుకమ్మ మరో అరుదైన ఘనత దక్కించుకుంది. బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని సోమవారం సరూర్ నగర్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరూర్ నగర్ స్టేడియంలో 63 అడుగులు ఎత్తు, 11 అడుగుల వెడల్పు, 7 టన్నుల బరువుతో భారీ బతుకమ్మను ఏర్పాటు చేశారు. ఆకాశాన్నంటే ఈ 63 అడుగుల మెగా బతుకమ్మ 'అతిపెద్ద బతుకమ్మ'గా గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. దీంతో పాటు బతుకమ్మ మరో ఘనత దక్కించుకుంది. ఈ 63 అడుగుల భారీ బతుకమ్మ చుట్టూ 1354 మంది మహిళలు ఒకేసారి ఆడిపాడారు. దీంతో ఒకేసారి ఎక్కువ మంది మహిళలు ఆడిపాడిన తెలంగాణ జానపద నృత్యంగా బతుకమ్మ గిన్నిస్ బుక్ రికార్డ్ నమోదు చేసింది. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు స్వయంగా పరిశీలించి ఈ మేరకు ప్రకటన చేశారు. తెలంగాణ పూల సింగిడి బతుకమ్మ 2 గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించడం పట్ల మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ..బతుకమ్మ ఖ్యాతిని ప్రపంచానికి చాటామని అన్నారు.బతుకమ్మ గిన్నిస్ బుక్ రికార్డ్ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఆడబిడ్డలు అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గల్లి నుంచి గ్లోబల్ వరకు ఏదైనా సాధిస్తామని మహిళలు నిరూపించారన్నారు. ఏ రంగంలోనైనా ముందుడుగు వేస్తామని అన్నారు. ఇంతగొప్ప కార్యక్రమం చేసిన సీఎం, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. బతుకమ్మకు ప్రతిష్టాత్మక గిన్నిస్ రికార్డ్ కోసం రెండు నెలలుగా కృషి చేసి కార్యక్రమం విజయవంతం చేసిన అందిరికి ఈ సందర్భంగా సీతక్క అభినందలు తెలియజేశారు. సరూర్‌నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ వేడుకలకు మిస్ వరల్డ్ ముద్దుగుమ్మలు హాజరై.. స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. థాయ్‌లాండ్‌కు చెందిన మిస్ వరల్డ్ ఒపాల్ సుచత

చువాంగ్ పాల్గొని బతుకమ్మను వేడుకలను తిలకించారు. అనంతరం మంత్రి సీతక్కతో కలిసి అందాల భామలు బతుకమ్మ ఆడారు. ఈ మేరకు మిస్ వరల్డ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కల్చర్ అంటే తనకు ఎంతో ఇష్టమని తెలిపింది. కాగా, తెలంగాణ బతుకమ్మ సంబరాలు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సొంతం చేసుకున్నాయి. ఏకంగా రెండు గిన్నిస్ రికార్డులను సాధించి.. చరిత్ర సృష్టించాయి. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కోసం 10 వేల మందితో బతుకమ్మ వేడుకను ప్రభుత్వం చేపట్టింది. ఈ నేపథ్యంలో మహా బతుకమ్మ కార్యక్రమం ఏకంగా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులను సొంతం చేసుకుంది.

# మోగిన స్థానిక నగారా

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు స్థానిక ఎన్నికల నిర్వహణకు ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. సోమవారం నుంచే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించి తొలి విడత ఎన్నికల ప్రక్రియ అక్టోబర్ తొమ్మిదో తేదీన ప్రారంభమై నవంబర్ 11వ తేదీన ముగుస్తుందనీ, రెండో విడత ఎన్నికల ప్రక్రియ 13.10.25న ప్రారంభమై 11.11.25న పూర్తవు తుందని వివరించారు. గ్రామపంచాయతీ ఎన్నికలను మూడు దశల్లో నిర్వహిస్తామని వెల్లడించారు. తొలివిడత ఎన్నికల ప్రక్రియ 17.10.25న ప్రారంభమై 31.10.25న పూర్తవుతుందనీ, రెండో విడత ఎన్నికల ప్రక్రియ 21.10.25న మొదలై 04.11.25న పూర్తవుతుందనీ, మూడో విడత ప్రక్రియ 25.10.25న ప్రారంభమై 08.11.25న ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు. జీపీ ఎన్నికలకు 15,522 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించి 15,302 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఒక్కో దశ ఎన్నికల ప్రక్రియ 15 రోజుల్లో ముగిస్తుందని తెలిపారు.

ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన, తదితర అధికారులు పాల్గొన్నారు. జిల్లాల ఎన్నికల అధికారులు రిజర్వేషన్లకు సంబంధించిన డేటా తమకు అందజేశారని తెలిపారు. దానికి సంబంధించిన గెజిట్‌లు కూడా విడుదల చేశారని చెప్పారు. ఈసీఐ నుంచి ఎలక్ట్రోరల్ జాబితాను తెప్పించుకుని పంచాయతీలు, ఎంపీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాను ఈ నెల పదో తేదీ నాటికి ఫైనల్ చేశామని తెలిపారు. జులై 15 వరకు సవరించిన ఓటర్ల జాబితా డేటా ఆధారంగా మండలాల వారీగా ఎంపీడీఓలు, డీపీఓల ద్వారా ముసా యిదా డ్రాఫ్టులు విడుదల చేశారని తెలిపారు. వర్షాల సమయంలోనూ ఓటర్ల జాబితా రూపొందిం చేందుకు ఎన్నికల అధికారులు కష్టపడ్డారని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఓటర్లు, పోటీచేసే అభ్యర్థులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మీడియా సహకరించాలనీ, ఎన్నికల సమాచారాన్ని ఎప్పటిక ప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

**బ్యాలెట్ పద్ధతిలోనే**

బ్యాలెట్ పద్ధతిలోనే స్థానిక ఎన్నిలను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించనున్నది. ఒకేసారి ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచి ఎన్నికలు నిర్వహిస్తున్న తరుణంలో అవసరాల రీత్యా బ్యాలెట్ బాక్సులను గుజరాత్, కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి కూడా తెప్పిస్తున్నది.

తొలి విడతలో 1998 పంచాయతీలకు, రెండో విడతలో 5414 పంచాయతీలకు, మూడో విడతలో 5321 పంచాయతీలకు ఎన్నికలు జరుగనున్నాయి. సర్పంచి, వార్డు మెంబర్ల నామినేషన్ల స్వీకరణకు ప్రతి విడతలోనూ రెండు రోజుల సమయాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం కేటాయించింది. ఆ రెండు రోజుల పాటు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లను అధికారులు స్వీకరిస్తారు. నామినేషన్లు తిరస్కరణకు గురి అయితే అప్పీల్ చేయడానికి ఒకరోజు, పరిష్కరించడానికి ఒకరోజు సమయాన్ని ఎన్నికల సంఘం వెచ్చించనున్నది. ప్రతి విడతలోనూ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుంది. తదనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. అదే రోజు ఫలితాన్ని డిక్లేర్ చేస్తారు. ఒకవేళ అనివార్య పరిస్థితుల్లో ఫలితం తేలకుంటే మరుసటిరోజు ప్రకటిస్తారు.

# ఫిల్మ్ ఇండిస్ట్రీకి ట్రంప్ షాక్

**సినిమాలపై 100శాతం సుంకాలు**

**భారతీయ చిత్రాలపై భారీ ప్రభావం**

**మోడీ జోక్యం చేసుకోవాలంటున్న సినీ పరిశ్రమ**

వాషింగ్టన్:**సెప్టెంబర్ 29 ,జర్నలిస్ట్ జర్నీ న్యూస్:**

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు, ఫార్మాపై 100 శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా మరో నిర్ణయం తీసుకున్నారు. దాంతో భారతీయ చిత్రాలపై భారీ ప్రభావం పడనున్నది. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై సుంకాలు అమలు చేయనున్నట్టు హెచ్చరించారు. వందశాతం సుంకాలను విధించనున్నట్టు ప్రకటించారు. విదేశీ సినిమాలపై వందశాతం సుంకాలు అమలుకానున్నాయి. 'మా సినిమా నిర్మాణ వ్యాపారాన్ని అమెరికా నుంచి.. ఓ శిశువు నుంచి మిఠాయిని తొలగించినట్టుగా ఇతరదేశాలు దొంగిలించాయని ఆయన ఆరోపించారు. బలహీనమైన, అసమర్థ గవర్నర్‌తో ఉన్న కాలిఫోర్నియా ముఖ్యంగా తీవ్రంగా దెబ్బతింది అంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. ఈ దీర్ఘకాల, ఎప్పటికీ అంతం కాని సమస్యను పరిష్కరించడానికి తాను



అమెరికా వెలుపల నిర్మించే అన్ని సినిమాలపై 100శాతం సుంకం విధించనున్నట్టు పేర్కొన్నారు. విదేశీ సినిమాలతో అమెరికన్ సినిమా పరిశ్రమకు 'జాతీయ ముప్పు'గా ట్రంప్ భావిస్తూ ట్రంప్ ఇలాంటి ప్రకటన చేశారు.

# కనకదుర్గమ్మకు సీఎం చంద్రబాబుపట్టువస్త్రాలు





(మొదటి పేజి తరువాయి)

పాటు పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, గాజులను కూడా ఆయన అమ్మవారికి అర్పించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులకు శాస్త్రోక్తంగా వేదాశీర్వచనం పలికారు. దర్శనానంతరం వారికి తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందజేశారు. ముఖ్యమంత్రి రాకతో ఇంద్రకీలాద్రిపై కోలాహలం నెలకొంది.

# దేశంలోనే అతిపెద్ద పైరసీ ముఠా గుట్టు రట్టు!

**పైరసీ ముఠాను పట్టుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు**

హైదరాబాద్ **సెప్టెంబర్ 29 (జర్నలిస్ట్ వార్త):**

తెలుగు చిత్ర పరిశ్రమతో పాటు దేశవ్యాప్తంగా సినీ రంగాన్ని దశాబ్దాలుగా పట్టి పీడిస్తున్న పైరసీ భూతంపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. దేశంలోనే అతిపెద్దదిగా భావిస్తున్న అంతర్జాతీయ పైరసీ ముఠా గుట్టును రట్టు చేసి, ఆరుగురు కీలక సభ్యులను అరెస్టు చేశారు. ఈ ముఠా కార్యకలాపాల వల్ల కేవలం తెలుగు ఇండస్ట్రీకే సుమారు రూ. 3,700 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు.ఈ ముఠా అత్యంత పకడ్బందీగా, ఆధునిక టెక్నాలజీని వాడుతూ పైరసీకి పాల్పడినట్లు విచారణలో తేలింది. థియేటర్లలోకి వెళ్లే ఏజెంట్లు పాప్‌కార్న్ డబ్బాలు, చొక్కా జేబులు, కూల్ డ్రింక్ టిన్లలో హై-ఎండ్ కెమెరాలు పెట్టి సినిమాలను చిత్రీకరించేవారు. రికార్డింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ స్క్రీన్ లైట్ కూడా ఆఫ్ అయ్యేలా ప్రత్యేక యాప్‌లను ఉపయోగించడంతో ఎవరికీ అనుమానం వచ్చేది కాదని పోలీసులు తెలిపారు. కొన్నిసార్లు థియేటర్లకు శాటిలైట్ ద్వారా పంపే కంటెంట్ ఐడీ, పాస్‌వర్డ్‌లను కూడా హ్యాక్ చేసి నేరుగా ఒరిజినల్ ప్రింట్లను దొంగిలించినట్లు సీపీ వివరించారు.ఇటీవల 'చసింగిల్' అనే సినిమా పైరసీకి గురైనట్లు అందిన ఫిర్యాదుతో ఈ కేసు దర్యాప్తు మొదలైంది. ఈ క్రమంలో జులై 3న వనస్థలిపురానికి చెందిన జానా కిరణ్ కుమార్ అనే ప్రధాన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా ఈ ముఠా వెనుక ఉన్న అంతర్జాతీయ నెట్‌వర్క్ బయటపడింది. ముఠాలోని కీలక సభ్యులు దుబాయ్, నెదర్లాండ్స్, మయన్మార్ వంటి దేశాల నుంచి తమ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు, పోలీసులకు చిక్కకుండా నెదర్లాండ్స్‌కు చెందిన ఐపీ అడ్రస్‌లను వాడుతున్నట్లు గుర్తించారు. ఏజెంట్లకు చెల్లింపులను క్రిప్టో కరెన్సీ రూపంలో జరిపేవారు. ఈ సందర్భంగా సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ, "టెలిగ్రామ్ ఛానెల్స్, టొరెంట్స్ ద్వారానే కాకుండా కొత్తగా 'ఎంవో' అనే పద్ధతిలోనూ పైరసీ చేస్తున్నారు. థియేటర్లలో కెమెరాలతో రికార్డ్ చేయడమే కాక, శాటిలైట్ సిగ్నల్ ను కూడా హ్యాక్ చేసి పైరసీకి పాల్పడుతుండటం ఆందోళన కలిగించే విషయం. దీనివల్ల నిర్మాతలు తీవ్రంగా నష్టపోతున్నారు" అని అన్నారు. ఈ ముఠా ఇప్పటివరకు తెలుగు, తమిళం, హిందీతో కలిపి సుమారు 40 చిత్రాలను పైరసీ చేసినట్లు ఆయన తెలిపారు.

# బాకీ కార్డుతో రేవంత్ భరతం పడతాం

**కాంగ్రెస్ అభయ హస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తం : కేటీఆర్**

హైదరాబాద్ **సెప్టెంబర్ 29 (జర్నలిస్ట్ వార్త):**

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు తమ పార్టీ ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమంతో రేవంత్ సర్కార్ భరతం పట్టబోతున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్సేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరి%ౌ% సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ%ౌ%ఎన్నికల సమయంలో తామిచ్చిన హామీల గురించి ప్రజలు మరిచిపోయారనే భావనలో కాంగ్రెస్ నాయకులున్నారని విమర్శించారు. కానీ ప్రజలకు అన్ని విషయాలూ గుర్తున్నాయని చెప్పారు. 'కాంగ్రెస్ అభయహస్తం' అంటూ అధికార పార్టీ నేతలు ఆర్భాటపు ప్రకటనలు గుప్పిస్తున్నారనీ, వాస్తవానికి అదే ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తం కాబోతోందని ఎద్దేవా చేశారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగమవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొడుతున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు.

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కూడా కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని గుర్తు చేశారు. వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని, కనీసం ఉన్న రోడ్లను కూడా సరిగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని ఆకాంక్షిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాగంటి గోపినాథ్ నాయకత్వంలో హైదరాబాద్‌లోని అన్ని సీట్లనూ బీఆర్ఎస్ కైవసం చేసుకుందని గుర్తుచేశారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆయన సతీమణి మాగంటి సునీతను ప్రజలు బంపర్ మెజారిటీతో గెలిపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రదీప్ చౌదరి వంటి ప్రజాబలం ఉన్న నాయకుల చేరికతో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని అన్నారు.

# నిండుకుండల్లా తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులు

దీనితో అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టులోకి వరద ప్రవాహం కొనసాగుతోంది. అధికారులు ప్రాజెక్టు 10 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 158 టీఎంసీల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 94,383 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, 96,003 క్యూసెక్కులను బయటకు పంపుతున్నారు. 29.917 టీఎంసీల పూర్తి సామర్థ్యం గల ప్రాజెక్టులో ప్రస్తుతం 18.237 టీఎంసీల నీరు ఉంది. ఇక నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి కూడా భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. 39 గేట్లను ఎత్తివేసి 4,10,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులోకి 3,40,000 క్యూసెక్కుల నీరు వస్తోంది. 1091 అడుగుల పూర్తి స్థాయి నీటి మట్టానికి, ప్రస్తుతం 1083.30 అడుగుల వద్ద ఉంది. 80.5 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి, ప్రస్తుతం 54.623 టీఎంసీల నీటి నిల్వ ఉంది. కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 1,50,244 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. అధికారులు 21 గేట్లను ఎత్తివేసి 1,51,144 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు కాగా, ప్రస్తుతం 1401.22 అడుగుల వద్ద ఉంది. అలాగే, 17.802 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి ప్రస్తుతం 12.736 టీఎంసీల నీటి నిల్వ ఉంది. నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి రికార్డు స్థాయిలో ఇన్ ఎ÷-లో కొనసాగుతోంది. ప్రాజెక్టులోని 26 గేట్లను ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 5,86,379 క్యూసెక్కుల నీరు వస్తుండగా అంతే మొత్తాన్ని బయటకు పంపుతున్నారు. ప్రాజెక్టు నీటిమట్టం 585.50 అడుగులకు చేరింది. భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం 44.3 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు





**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్ 29 (జర్నలిస్ట్ వార్త) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంతో పాటు కొన్ని గ్రామా ల్లో తెలంగాణ ప్రత్యేక పండుగ తెలుగింటి ఆడపడుచు లు జరుపుకునే సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనం గా నిర్వహించారు. మహిళలు రంగు రంగుల పూలతో త్రికోణా కారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడారు. ఎంగిలిపువ్వు అమ్మతో పాటు ,సద్దుల బతుకమ్మ,ఇలా దేని ప్రత్యేకత దాని దే,తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలోఅని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్టసుఖాలు,ప్రేమ,స్నేహం,బంధుత్వ, ఆప్యాయతలు, భక్తి, భయం, చరిత్ర, పురాణాలు, తదితర ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగఅని మహిళలు దేవాలయాల వద్ద, చెరువుకట్టల వద్ద భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలుఆడి సంబరాలుఘనంగా జరుపుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగేలా స్టేషన్ఘన్పూర్ పట్టణ కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ బి రాధాకృష్ణ ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, గ్రామలలో గ్రామ పంచాయ తీ అధికారులు, పోలీసులు, సంబంధిత అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ అని,2వ రోజు అటుకుల బతుకమ్మ, 3వ రోజు ముద్దపప్పు బతుకమ్మ, 4వ రోజు నానేబియ్యం బతుకమ్మ,5వ రోజు అట్ల బతుకమ్మ,6వరోజు అలిగిన బతుకమ్మ,7వ రోజు వేపకాయల బతుకమ్మ,8వ రోజు వెన్నముద్దల బతుకమ్మ, 9వ రోజు సద్దుల బతుకమ్మ అని తొమ్మిది రోజులపాటు ఆడపడుచులు బతుకమ్మ పండుగను జరుపుకొని సోమవారం రోజున మహిళలు సద్దుల బతుకమ్మ వేడుకలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగ పరుచుకోవాలి

### ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

### ఖిలా వరంగల్ డిప్యూటీ తహసిల్దార్ గాదం రమేష్



**వరంగల్/సెప్టెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం 44వ డివిజన్ లోని అల్లిపూర్ నందు పౌర హక్కుల దినోత్సవం సోమవారం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా కిల వరంగల్ మండల డిప్యూటీ తాసిల్దార్ గాదం రమేష్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద బలహీన వర్గాలు సద్వినియోగ పరుచుకోవాలని, అంబేద్కర్ కలలుగన్న సమాజానిర్మాణ కోసం అహర్నిశలు కృషి చేయాలని, అంబేద్కర్ ఆలోచన విధానం ప్రజల్లోకి తీసుకెళ్లి సమాజాన్ని చైతన్య పరచాలని, అంటరానితనం రూపు మాపుటకు ప్రతి ఒక్కరు కంకణ బద్దులై సమ సమాజ స్థాపన కొరకు నిరంతరం సమానత్వ దిశగా పయనింప చేయాలని,సామాజిక మార్పు సమాజం లో తీసుకువెళ్లాలని,ప్రజలు తమ హక్కులతో పాటు విధులు, భాధ్యతల పట్ల శ్రద్ధ చూపాలని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం జవాబుదారీగా నిలవాలని, రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా దోహదపడాలని, ప్రజల వద్దనుండి వచ్చిన వినతులను స్వీకరించి ప్రరిష్కరించేలా ప్రయత్నిస్తామన్నారు, అనంతరం పౌర హక్కుల దినోత్సవ ప్రతిజ్ఞ చేయడం జరిగినది,ఇంకా ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బి ప్రసాద్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పీ కరుణాకర్,అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ కమిటీ సభ్యులు డాక్టర్ మధుపాక ఎల్లయ్య, అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాంకాల యాదగిరి, D V M C సభ్యులు నమి%శీ%ద్ల చిన్నస్వామి, వాసం సాంబయ్య, మాజీ ఎంపిటిసి చింత ప్రకాష్, మాజీ ఉపసర్పంచ్ బుస వెంకటేష్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



**తల్లాడ/సెప్టెంబర్29(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రెడ్డి సంఘం కోలాటం సెంటర్ బతకమ్మలు ఆడే బృందానికి కోలాటకర్రలు స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు, జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ దారా శ్రీనివాసరావు , ముగ్గురూ మాట్లాడుతూ దసరా బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా రెడ్డి సంఘం దగ్గర కోలాట కర్రలు తల్లాడ లయన్స్ క్లబ్ తరపున స్పాన్సర్ చేయడం జరిగినది. బతుకమ్మ ఉత్సవాలంటే తెలంగాణ పండుగ ఈ కార్యక్రమాన్ని బయటి దేశాల వారు మన బతుకమ్మ పండుగని ఫాలో అవుతుంటారు. పువ్వులతో పూలను పూజించే పండుగ ఈ పువ్వులను వర్షాకాలం చెరువులో కలపటం మూలంగా నీళ్లన్నీ ఫ్రెష్ గా తయారై పంటలు మంచిగా పండుతాయి. అందరూ ఆరోగ్యంగా ఉంటారు, కాబట్టి ఎప్పటినుంచో మన పూర్వీకులు దగ్గర నుంచి పండుగ చేస్తు న్నారు ఈ పండుగ సందర్భంగా దసరా బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, సెక్రటరీ నంబూరు కనకదుర్గ ప్రసాద్, దగ్గుల ప్రభాకర్ రెడ్డి , తల్లాడ రెడ్డి సంఘం పెద్దలు గ్రామ ప్రజలు మొదలగువారు పాల్గొన్నారు.

## దుర్గమాతను దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి/సెప్టెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో సోమవారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విరెడ్డి మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలిపారు. నవరాత్రి పర్వదినాలు మనకు ధైర్యం, శక్తి, సమైక్యతను ప్రసాదించే శుభదినాలు అని పేర్కొన్నారు.సంస్కృతి,సాంప్రదాయాలకు నిలయం తెలంగాణ రాష్ట్రం అన్నారు. పండుగల ద్వారా ప్రజల మధ్య ఐక్యత, స్నేహభావం మరింతగా పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, పాలకుర్తి సోమనాథ్ ఆలయ చైర్మన్ టి కృష్ణమాచార్యులు,వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, ముద్ర బోయిన వెంకన్న, గజవెల్లి శేఖర్, గుగులోత్ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి



**ఖమ్మం/సెప్టెంబర్29(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం పాలేరు నియోజకవర్గంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలో పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రి శ్రీనివాస రెడ్డి పండుగ సందర్భంగా ప్రజలకు సద్దుల బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం



**రాయపర్తి/సెప్టెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండలం జయరాం తండా(ఎస్)గ్రామానికి చెందిన బానోత్ బాలు నాయక్ కూతురు బానోత్ అన్షిత ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హన్మకొండ గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటుండగా సోమవారం బాధిత కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,కర్ర రవీందర్ రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్,మాజీ సర్పంచ్ బానోత్ పద్మరవి, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీ పట్టివేత



**పెనుబల్లి/సెప్టెంబర్29(జర్నలిస్ట్ వార్త):** పెనుబల్లి మండలం మండలపాడు వద్ద పోలీసులు తనిఖీ లు నిర్వహించగా ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ ని పట్టుకున్నారు. పోలీస్ లను చూసి లారీ డ్రైవర్ పరారయ్యాడు. పోలీస్ లు లారీ నీ స్వాధీనం చేసుకుని యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఏస్ ఐ వెంకటేష్ తెలిపారు. అక్రమ రవాణా పై మరింత దృష్టి సారిస్తామని తెలిపారు.

## శ్రీ సరస్వతి దేవి అవతారంలో దుర్గాదేవి





**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్ 29 (జర్నలిస్ట్ వార్త) :** మండలంలోని తాటికొండ గ్రామంలో గల శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవముల సందర్భంగా ఎనిమిదవ రోజు శనివారం శ్రీ సరస్వతి దేవి అవతరంలో దుర్గాదేవి దర్శ నమిచ్చారు.ఈసందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకం, నిత్యహోమం,నిత్య పూర్ణాహుతి, కుంకు మార్చన, అక్షరాభ్యాసం తదితర పూజలు అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలఅనంతరం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీ సరస్వతి దేవి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్య క్రమంలో అర్చకుడు జీడికంటి వరుణా చార్యులు, దేవలయ ధర్మకర్తల మండలి సభ్యులు, భవాని మాల దీక్ష తీసుకున్న సభ్యులు, భక్తులు మహిళలు, తదిత రులు పాల్గొన్నారు.

## బయ్యారంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**బయ్యారం/సెప్టెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం మండలం వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు అన్ని గ్రామాల్లో మహిళలు, ఆడపడుచులు, సద్దుల బతుకమ్మ వేడుకలను సంబరాలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. గాంధీ సెంటర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి తొమ్మిదో రోజు దుర్గాష్టమి సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా మహిళలు అడవిలో అరుదుగా దొరికే తంగేడు, గునుగు పూలు, గుమ్మడి పూలు, సీతమ్మ జడ పూలు,మందార,గోరింట పూలు, రుద్రాక్ష పూలు,టేకు పూలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పసుపుతో గౌరమ్మను తయారు చేసి అలంకరణ చేశారు.పేర్చిన బతుకమ్మలను గాంధీ సెంటర్ లో ఒక్కచోట చేర్చి బతుకమ్మ పాటలు డీజె పాటలు, కోలాటం పాటలతో సంబురంగా బతుకమ్మల చుట్టూ తిరుగుతూ సంబరాలు చేశారు. అనంతరం పసుపుతో చేసిన గౌరమ్మకు భక్తిగా పూజలు చేసి గంగమ్మ వడిలోకి చేర్చారు.ఈ బతుకమ్మ వేడుకలు గాంధీ సెంటర్ కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ బతుకమ్మ వేడుకల్లో మారం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు దుర్గ దేవి అలంకరణతో కూడిన బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి అమ్మవారి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారు..



**బయ్యారం/ సెప్టెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):** శ్రీ దేవి నవరాత్రిల్లో ఎనిమిదవ రోజు బయ్యారం శ్రీ కోదండ రామాలయంలో ప్రతిష్టించిన అమ్మవారు శ్రీ మహా పుస్తకరూప సరస్వతీ అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు.సోమవారం, ఆశ్వయుజ శుద్ధ సప్తమి, మూలా నక్షత్రం రోజు ఇక నవరాత్రుల్లో మూలా నక్షత్రం రోజున అమ్మవారిని శ్రీ సరస్వతి దేవి అలంకారంలో ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారికి నైవేద్యంగా ధద్యోజనం లేదా కొబ్బరి అన్నం, అటుకులు, బెల్లం వంటివి సమర్పించారు.శారద శరన్నవరాత్రులలో భాగంగా మూలా నక్షత్రం రోజున అమ్మవారు శ్రీ పుస్తకరూప సరస్వతీ దేవి అవతారంలో మాత దర్శనమివ్వడంతో భక్తులకు అభయ ప్రధానం చేస్తోంది.శారదా శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ సరస్వతీదేవి అలంకారములో దర్శనమిస్తారు. మూలా నక్షత్రం శ్రీ అమ్మవారి జన్మనక్షత్రం. మహాకాళి, మహాలక్ష్మీ, మహాసరస్వతిగా శక్తిస్వరూపాలతో దుష్ట సంహారం చేసిన శ్రీదుర్గాదేవికీ శరన్నవరాత్ర ఉత్సవాలలో మూలా నక్షత్రం రోజున వాగ్దేవతామూర్తి అయిన సరస్వతీ అవతారంలో కనిపించి భక్తులకు దర్శనమిస్తోంది. ఈ రోజు దర్శనం చేసుకున్న వారిని బుద్ధి,జ్ఞానాన్ని ప్రసాదిస్తోంది. సరస్వతీ దేవిని సేవించడం వలన విద్యార్థినీ విద్యార్థులకు అమ్మవారిని అనుగ్రహంవలన సర్వ విద్యలయందు విజయం పొందుతారని అర్చకులు సుదర్శన చార్యులు అన్నారు.ఈ పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి కృపకు ప్రాప్తులు అయ్యారు.

## సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా ని మర్యాదపూర్వకంగా కలిసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ,వైరా మార్కెట్ వైస్ చైర్మన్





**తల్లాడ/సెప్టెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి పట్టణం నందు ఎమ్మెల్యే నివాసం నందు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవిని కాపా సుధాకర్ కి ఇప్పించిన సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతులు కి శాలువాతో సత్కరించి వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ . అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కాపా సుధాకర్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, కాపా మహేష్, గుండ్ల వెంకటేశ్వర్లు, భూక్య అంజయ్య, కుప్పల నరసింహారావు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే ఎస్ఆర్ఆర్ లక్ష్యం

## - ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి/సెప్టెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):** గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించడమే ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ లక్ష్యం అని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం మండలోని సూర్య తండా గ్రామంలో దసరా,దీపావళి పండుగ ను పురస్కరించుకొని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్, బ్రేవ్ హార్టెడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రామీణా స్థాయి కబడ్డీ పోటీలను ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఎటువంటి చెడు వ్యసనాలకు పాల్పడకుండా క్రీడలపై దృష్టి సారించాలని అన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వం తోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.యువత చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్,ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్,ఐత రామ్ చందర్, చిన్నల రాజబాబు, బసబోయిన సుధాకర్, ఎండీ అక్బర్, ఐత కుమార్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, పోగులకొండ వేణు, ఉబ్బని సింహాద్రి, పెద్దోగోని జీవన్, ఉబ్బని మధు, ఐత జంపి, రమాకాంత్, గుండె రాకేష్,మాజీ ఎంపీటీసీ మునవత్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి మండలంలో సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు వారీగా




**సత్తుపల్లి/సెప్టెంబర్29(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి మండలంలోని గ్రామాల వారిగా సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్ల కేటాయింపు ఈ విధంగా ఉంది రుద్రాక్ష పల్లి, రేగళ్లపాడు ఎస్టీ (జనరల్) ,యాతాలకుంట ఎస్టీ (మహిళ), బేతపల్లి బీసీ (జనరల్), బుగ్గాపాడు బీసీ (మహిళ), చెరుకుపల్లి జనరల్, కాకర్లపల్లి బీసీ (జనరల్), కిష్టారం జనరల్ (మహిళ) కొత్తూరు ఎస్సీ (జనరల్) , తాళ్లమడ ఎస్సీ (జనరల్) గంగారం బీసీ (మహిళ), గౌరీ గూడెం ఎస్టీ (మహిళ), రామానగరం బీసీ (జనరల్), పాకల గూడెం ఎస్టీ (జనరల్), రామ గోవిందాపురం బీసీ (మహిళ), నారాయణపురం ఎస్సీ (మహిళ), కిష్టాపురం జనరల్, తుమ్మూరు బీసీ (జనరల్), రెజర్ల జనరల్ మహిళ, సదాశివుని పాలెం ఎస్సీ (మహిళ), సిద్దారం ఎస్టి( జనరల్) రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఈ నిర్ణయం స్థానిక రాజకీయాల్లో కొత్త సమీకరణలకు దారితీసే అవకాశం ఉంది.

# చిన్నారుల అక్షరబ్యాస కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్,

## -రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్.





**సత్తుపల్లి/సెప్టెంబర్ 29(జర్నలిస్టు వార్త):** దసరా నవరాత్రులు సందర్బంగా సోమవారం అమ్మ వారి స్వరస్వతి అవతారం మూల నక్షత్రం సందర్బంగా సత్తుపల్లి పట్టణం లో గల సరస్వతి అమ్మ వారి గుడి సన్నిధిలో సుమారు 200 మంది చిన్నారులకు వెద మంత్రాలతో అక్షరబ్యాసం పూజా కార్యక్రమం పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. .ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, సీనియర్ నాయకులు కమల్ పాషా, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, మహిళా, యూత్,ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# నర్సంపేట ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**నర్సంపేట,/సెప్టెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):**నర్సంపేట పట్టణంలో అంగన్వాడీ టీచర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి కుటుంబ సభ్యులతో సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ ను పేరుస్తూ పూల గౌరమ్మను ప్రజలందరూ ఘనంగా బతుకమ్మ ఆటపాటలతో జరుపుకోవాలని కోరుతూ సద్దుల బతుకమ్మ పండుగ నుండి గౌరమ్మ తల్లి అందరినీ చల్లగా చూడాలని ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది.

# పెద్ది సుదర్శన్ రెడ్డి ని కలిసిన నర్సంపేట పట్టణ గౌడ సంఘం పెద్దలు కమిటీ బాధ్యులు



**నర్సంపేట/సెప్టెంబర్29 (జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పట్టణంలోని గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో అక్టోబర్ 4, 5, 6 తేదీలలో నిర్వహించనున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి, సురమాంబ దేవి, శ్రీ రేణుక ఎల్లమ్మ జమదాగ్ని పండుగ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ని నర్సంపేట పట్టణ గౌడ సంఘ పెద్దలు కమిటీ బాధ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ , గౌడ సంఘం అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, సంఘం పెద్దలు సారయ్య గౌడ్, గిరగాని సాంబయ్య గౌడ్ గిరగాని కిరణ్ ,తాళ్లపల్లి చంద్రమౌళి, తాళ్లపల్లి శ్రీను, గాధగోని సాంబయ్య, బొమ్మ గాని కుమారస్వామి, గిరగని చంద్రమౌళి, గండు లింగయ్య, పెద్దలు పాల్గొన్నారు.

# నిరుపేదకు హాస్టల్ ఫీజు, ఎమ్మెల్యే చేతుల మీద అందించిన డాక్టర్




**ఏనుకూరు/సెప్టెంబర్29 (జర్నలిస్ట్ వార్త):** మండలం రేపల్లెవాడ అర్జునవాడకు చెందిన మేడి రాములు కూతురు మేడి నాగేశ్వరి ఎంబిబిఎస్ సీటు సాధించింది చాలా నిరుపేద కుటుంబానికి చెందిన నాగేశ్వరి హాస్టల్ వసతి ఫీజులు బుక్స్ కి ఇతర స్టడీ కి సంబంధించిన ఖర్చుల నిమిత్తం ఏనుకూరు మండలానికి చెందిన డాక్టర్ కొలిశెట్టి నరేష్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు మంచి మనసుతో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా పదివేల రూపాయలు చెక్కు అందించి ఎమ్మెల్యే కూడా అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఏనుకూరు మండల గిరిజనులకు కొత్త మేడిపల్లి గుత్తి కోయిలకు ఎంతోమందికి ఆర్థిక సహాయం చేస్తూ ఉచితంగా వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యులు కొలిశెట్టి నరేష్ నీ తన స్థాపించిన గాయత్రి హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ని ఎమ్మెల్యే, ఏన్కూరు మండల ప్రజలు అభినందించారు

# తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా కోలాట కర్రలు వితరణ.

**తల్లాడ/సెప్టెంబర్29(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోదూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రెడ్డి సంఘం కోలాటం సెంటర్ బతకమ్మలు ఆడే బృందానికి కోలాటకర్రలు స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు, జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ దారా శ్రీనివాసరావు , ముగ్గురూ మాట్లాడుతూ దసరా బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా రెడ్డి సంఘం దగ్గర కోలాట కర్రలు తల్లాడ లయన్స్ క్లబ్ తరపున స్పాన్సర్ చేయడం జరిగినది. బతుకమ్మ ఉత్సవాలంటే తెలంగాణ పండుగ ఈ కార్యక్రమాన్ని బయటి దేశాల వారు మన బతుకమ్మ పండుగని ఫాలో అవుతుంటారు. పువ్వులతో పూలను పూజించే పండుగ ఈ పువ్వులను వర్షాకాలం చెరువులో కలపటం మూలంగా నీళ్లన్నీ ఫ్రెష్ గా తయారై




పంటలు మంచిగా పండుతాయి. అందరూ ఆరోగ్యంగా ఉంటారు, కాబట్టి ఎప్పటినుంచో మన పూర్వీకులు దగ్గర నుంచి పండుగ చేస్తు న్నారు ఈ పండుగ సందర్భంగా దసరా బతుకమ్మ శు




భాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, సెక్రటరీ నంబూరు కనకదుర్గ ప్రసాద్, దగ్గుల ప్రభాకర్ రెడ్డి , తల్లాడ రెడ్డి సంఘం పెద్దలు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్..

## - పూలను దైవంగా భావించే ప్రకృతి పండుగ బతుకమ్మ.

## - నియోజకవర్గ ప్రజలకు దుర్గామాత ఆశీస్సులు ఉండాలని,అందరికి దసరా శుభాకాంక్షలు తెలిపారు.



**హుజురాబాద్/సెప్టెంబర్29(జర్నలిస్ట్ వార్త)** ప్రపంచంలో పూలను దైవంగా భావించి తొమ్మిది రోజులు దైవంగా కొలుచుకొని మళ్ళీ అదే పూలను ప్రకృతి ఒడిలోకి పంపించే గొప్ప పండుగ బతుకమ్మ అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోనీ అన్ని మండలాల్లో ఆయన పర్యటించారు.మహిళలతో బతుకమ్మ ఆడుతూ వారికి ఉత్సాహాన్ని కలిగించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు సేవ చేస్తూ మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతుందని,ఆ దుర్గామాత ఆశీర్వాదం వలన ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నియోజకవర్గ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాల్లు,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



# విద్యుత్ కాంతులలో సద్దుల బతుకమ్మ

## ఏఈ శంకర్ ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది పహారా

**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్29 (జర్నలిస్ట్ వార్త):** స్టేషన్ ఘనపూర్ సోమవారం మునిసిపల్ పట్టణ కేంద్రంలోని చెరువు కట్ట వద్ద సాయంత్రం నుండి అర్ధ రాత్రి వరకు సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఎన్పిడిసిఎల్ ఘనపూర్ టౌన్ ఏఈ పగిడి మంతల శంకర్ పర్యవేక్షణలో విద్యుత్ సిబ్బంది అందు బాటులో ఉండి విద్యుత్ సరఫరాలో అంతరా యం



ఏర్పడకుండా విధులు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏఈ శంకర్ మాట్లాడుతూ తొమ్మిది రోజులు తెలంగాణ ఆడబిడ్డలు తెలంగాణ సాంస్కృతి, సాంప్ర దాయాలకు ప్రతీకగా భక్తి శ్రద్దలతో తీరొక్కపూలతో అలంకరించిన బతుకమ్మలతో సంబరాలు జరుపుకొని సోమవారం చివరిరోజు సద్దులబతుకమ్మ విద్యుత్ కాంతులమధ్య నిరంతరాయ విద్యుత్ సరఫరాలో ముగించడంలో పాలుపంచుకొన్న ఆడబిడ్డలతో పాటు పట్టణ ప్రజలకు,విద్యుత్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలి పారు. విద్యుత్ సిబ్బంది రాబోయే విజయ దశమికి నిరంతరాయ సరఫరాకోసం ఏర్పాట్లను చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోర్మెన్ ఎడ్ల రాజేందర్,



ఎస్ఎల్ఐ ఎల్ రామాచారి,ఎల్ఐ ఓ యాదగిరి,లైన్మెన్ వాసం శ్రీధర్,యుగేందర్,అన్వర్ పాషా,నాగరాజు, రాము,శ్రీను,కుమార్,అశోక్ మునిసిపల్ సిబ్బంది రమేష్,రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలో మద్యం తరలింపు...

## అధికారుల పర్యవేక్షణ కరువు...

### వర్ధన్నపేటలో ఎరులై పారూతున్న లిక్కర్ -సోషల్ మీడియా లో వైరల్




**వర్ధన్నపేట/సెప్టెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):** సద్దుల బతుకమ్మ చివరి రోజు కావడంతో లిక్కర్ డాన్ లు విచ్చలవిడిగా ఆటోలద్వారా మధ్యని తరలుస్తున్నారని సోమవారం వర్ధన్నపేట లోని సోషల్ మీడియా ద్వారా వైరల్ గా మారింది.బడి గుడి అనే తేడా లేకుండా విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారు. సంబంధిత అధికారులు బెల్టు షాపుల్లో జరుగుతున్న అమ్మకాలపై ఎక్సైజ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న రనే ఆరోపణలు బహిరంగా వినిపిస్తున్నాయి. గ్రామంలోనికిరాణా షాపుల్లో మద్యం ఏరులై పారు తోంది. లిక్కర్ షాపులతో పాటు ఎక్కడ పడితే అక్కడ మద్యం దొరుకుతుండడంతో వర్ధన్నపేట మండలం పరిధిలోని గ్రామాలు మద్యం మత్తులో జోగుతున్నాయి. వైన్స్ షాపుల నుంచి బెల్టు షాపులకు ప్రతి రోజు మద్యం సీసాలు వెల్తున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు చూసీ చూడనట్లుగా ఉంటున్నారని విమర్శలు వస్తున్నాయి. రెండు రోజుల్లో దసరా పండగ వస్తుండడంతో బెల్టు షాపులు పెరిగిపోయాయాని . ఒక్కో బెల్ట్ షాప్ నుంచి ఎక్సైజ్ శాఖకు వేల రూపాయలు మామూళ్లు వెళ్తున్నాయని, అందుకే ఎక్సైజ్ పోలీసులు బెల్ట్ దుకాణాలను కట్టడి చేయడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యువకులు మద్యానికి బానిసై దాడులు, హత్యలకు తెగబడుతున్నారని, ఇవన్నీ తెలిసినప్పటికీ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఏం చేస్తోందని ప్రశ్నిస్తున్నారు. బెల్టు షాపుల నిర్వాహకులు ఎమ్మార్పీ ధర కంటే అధికంగా వసూలు చేస్తూ సామాన్య ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నప్పటికీ అధికారులు ఎందుకు స్పందిచడం లేదని ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా సంబందింత అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిందే మరి.

# సరవస్వతీ దేవిగా కనకదుర్గమ్మ

## ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు



విజయవాడ, **సెప్టెంబర్ 29 (జర్నలిస్ట్ వార్త):** ఇంద్రకీలాద్రిపై 2025 దసరా ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. 'మూలా నక్షత్రం' కావడంతో సోమవారం సరస్వతీ దేవి అలంకారంలో దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. అమ్మవారి దర్శనానికి అర్ధ రాత్రి నుంచే భక్తులను అనుమతించారు. దీంతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. అమ్మవారి దర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. వినాయక గుడి నుంచి సుమారు 3 కిమీ మేర భక్తులు బారులు తీరారు. ఉదయం 9:30 గంటలకు లక్ష మంది భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకున్నారని బెజవాడ ఆలయ అధికారులు తెలిపారు. ఈరోజు 3 లక్షల పైచిలుకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. మూల నక్షత్రం సందర్బగా వీఐపీ, వీవీఐపీ దర్శనాలను రద్దు చేశారు. అన్ని క్యూ లైన్‌లలో ఉచిత దర్శనం ఏర్పాట్లు చేశారు. తిరుపతి తరహాలో భక్తులకు హోల్డింగ్ పాయింట్స్, పదికి పైగా కంపట్మెంట్స్ ఏర్పాటు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు వాటర్ బొట్టిల్స్, బిస్కెట్ పాకెట్స్, పాలు, మజ్జిగ పాకెట్స్ పంపిణి చేస్తున్నారు. సరస్వతిదేవి అలంకారంలో దర్శనమిస్తున్న జగన్మాత దుర్గమ్మను కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) దర్శించుకున్నారు. మధ్యాహ్నం 3:30 గంటల నుంచి 4:30 నిముషాలకు సీఎం చంద్రబాబు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.

# తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

## హనుమంత వాహనంపై ఊరేగిన శ్రీవారు



తిరుమల**సెప్టెంబర్ 29 (జర్నలిస్ట్ వార్త):** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం ఉదయం 8 గంటలకు శేషాచలాధీశుడు శ్రీ కోదండ రాముని అవతారంలో ధనుస్సు, బాణం ధరించి తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రివాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురిని చూసిన వారికి పుణ్య ఫలం లభిస్తుంది.సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణరథంపై శ్రీమలయప్ప స్వామివారు భక్తులను కటాక్షిస్తారు. రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ,

# ఐక్యతకు మారుపేరే ఐనవోలు ప్రజలు

పూలను దైవంగా భావించే ప్రకృతి పండుగ బతుకమ్మ పండగ

సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని

ప్రోత్సాహక బహుమతులు అందజేసిన రవీందర్ రావు











**ఐనవోలు/సెప్టెంబర్29(జర్నలిస్ట్ వార్త)** ప్రపంచంలో పూలను దైవంగా భావించి తొమ్మిది రోజులు దైవంగా కొలుచుకొని మళ్ళీ అదే పూలను ప్రకృతి ఒడిలోకి పంపించే గొప్ప పండుగ బతుకమ్మ అని టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేనిరవీందర్ రావు అన్నారు.సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా తమ సొంత గ్రామమైన ఐనవోలు లో సోమవారం ఆయన పర్యటించారు.మహిళలతో బతుకమ్మ ఆడుతూ వారికి ఉత్సాహాన్ని కలిగించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు సేవ చేస్తూ మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతుందన్నారు. తెలంగాణ సంస్కృతి, ఆచార వ్యవహారాలను ఈ పూల పండుగ ప్రతిబింబిస్తుందని తెలిపారు. బతుకమ్మలను ఎంతో అందంగా అలంకరణ చేసిన మహిళలకు చైర్మన్ మార్నినేని చేతుల మీదుగా నగదు బహుమతి అందజేశారు. ఐక్యతకు మారుపేరుగా ఐనవోలు మండలం ప్రజలు నిలుస్తారని గుర్తు చేస్తారు. భక్తిశ్రద్ధలతో హిందూ ఆచారాలను పాటిస్తారని తెలిపారు. మత్తాలకు అతీయుతంగా బతుకమ్మ పండగలో పాల్గొని ఐక్యతను చాటుకోవడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వహయాంలోనే నిరుపేద ప్రజల అభివృద్ధి జరుగుతుందని.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక మాజీ ప్రజా ప్రతినీదులు,నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకురాల్లు,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

### ఆడపడుచులు ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ పండుగను

# ఆడబిడ్డలతో కలిసి బతుకమ్మ

# ఆడి పాడిన ఎమ్మెల్యే నాగరాజు







**వరంగల్/సెప్టెంబర్ 29(జర్నలిస్ట్ వార్త):**ఆడపడుచులు ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ పండుగఅని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. సోమవారం బతుకమ్మ పండగ పుర స్కరించెకొని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 46, 64వ డివిజన్ల పరిధి లోని మడికొండ మెట్టు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ఆడబిడ్డలతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బతుకమ్మ ఆడి పాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఆడపడుచులు ఔన్నత్యానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను రాష్ట్ర ప్రజలు అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి ప్రతీకగా నిలిచిన సద్దుల బతుకమ్మ సందర్భంగా రాష్ట్ర నియోజకవర్గ ఆడబిడ్డలకు సతుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంగిలి పూలతో ప్రారంభమై, సద్దుల బతుకమ్మతో శోభాయమానంగా ముగిసిన ఈ తొమ్మిది రోజులు ఆడపడుచుల ఆనందాల ఉత్సవమని తెలిపారు. తల్లి గౌరమ్మను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే ఈ పండుగలో భాగంగా మహిళలు ఆరాటంగా పూలను సేకరించి, వాటిని అందంగా అలంకరించి బతుకమ్మను పేర్చి, పాటలతో, నృత్యాలతో సంబరాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. మహిళలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, బతుకమ్మ పండుగను ప్రతి గృహంలో సంతోషంగా, సాంప్రదాయబద్ధంగా జరుపుకోగలిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ల్లో మడికొండ సీఐ కిషన్ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ ఆభి మానులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఫుల్‌గా రియల్‌ఎస్టేట్ దందా

# రాష్ట్రాన్ని దోచుకుంటున్న రేవంత్

### తెలంగాణ ఆస్తులను ప్రైవేటు కంపెనీలకు : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



హైదరాబాద్,**సెప్టెంబర్ 29 (జర్నలిస్ట్ వార్త):** సీఎం రేవంత్‌రెడ్డికి రియల్‌ఎస్టేట్ దందా తప్పిదే ఇంకేం తెలియదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ దందా ఫుల్‌గా నడుస్తున్నదని ఆరోపించారు. ఓ పథకం ప్రకారం ఎల్ అండ్ టీ సంస్థపై ఒత్తిడి తెచ్చి హైదరాబాద్ మెట్రో నుంచి తప్పించారని, తద్వారా రూ.వెయ్యి కోట్లు లాభం పొందాడన్నారు. రాష్ట్ర ప్రజలపై రూ.15 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. హైదరాబాద్ మెట్రో ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ మెట్రోకు ఉన్న రూ.35వేల కోట్ల ఆస్తులను ఆదాని, మెగాకి కట్టబెట్టడానికి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీ ప్రజలను మోసం చేసి తెలంగాణ ప్రజలపై రుద్దాలని చూస్తున్నారని చెప్పారు. ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి అంటేనే ప్రకలకు ఒక జోక్ అయిందని ఎద్దేవా చేశారు.